క్లుప్తంగా

ఎరువుల పంపిణీ

దత్తిరాజేరు: మండలంలోని గడసాం రైతు సేవా కేంద్రంలో రైతులకు వీఏఏ జయశ్రీ మంగళవారం ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సేవా కేంద్రంలో యూరియా, పొటాష్, తదితర ఎరువులు అందుబాటులో ఉన్నాయని చె ప్పారు. ఎరువులు కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం



రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రం అందజేస్తున్న మాలమహానాడు మండల అధ్యక్షుడు కిరణ్

వేపాడ: ఎస్సీ వర్గీకరణను తామంతా వ్యతిరేకిస్తున్నామని ఏపీ మాలమహానాడు మండల అధ్యక్షుడు దేబార్కి కిరణ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌కు మంగళవారం వచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసి ఎస్సీ వర్గీకరణ చేయవద్దని వినతిపత్రం అందజేశామని ఆయన చెప్పారు. వర్గీకరణను ఎస్సీలు అంతా వ్యతిరేకిస్తునారని అన్నారు.

వైద్యశిబిరం



వైద్యసేవలందిస్తున్న డాక్టర్ సుష్మ, సిబ్బంది

గజపతినగరం: మండలంలోని రామన్నపేట గ్రామంలో మంగళవారం 104 వైద్య శిబిరం నిర్వహించారు. మరుపల్లి పీహెచ్‌సీ డాక్టర్ సుష్మ వైద్య సిబ్బందితో కలిసి శిబిరంలో 67మందికి వివిధ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేసి, ఆరోగ్య జాగ్రత్తలు సూచించారు. అనంతరం గృహసందర్శన చేసి వృద్ధులు, బెడ్‌రెస్ట్ రోగులకు వైద్య సేవలందించారు.

అన్నదానం



ప్రత్యేక అవసరాల పిల్లలకు భోజనాలు వడ్డిస్తున్న మహేశ్వరరావు, దంపతులు

కొత్తవలస: మండలంలోని ఆంజనేయపేట సమీపంలోని చైతన్య మానసిక వికలాంగుల పాఠశాలలో ప్రత్యేక అవసరాల పిల్లలకు వాగ్దేవి కళాశాలల కరస్పాండెంట్ కె.మహేశ్వరావు ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం చేశారు. శాసన మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ తనయుడు, ధీర ఫౌండేషన్ అధినేత సందీప్ పుట్టినరోజు నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు తుమ్మికాపల్లి గేటు సమీపంలోని వాగ్దేవి కళాశాల ప్రాంగణంలో భారీ కేక్ కట్ చేశారు.

అపరాల సాగుతో భూసారం



చెరుకుపల్లిలో పెసర పంటను పరిశీలిస్తున్న ఏఓ అనురాధ

దత్తిరాజేరు: అపరాల సాగుతో భూసారం పెరుగుతుందని ఏఓ అనురాధ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా లింగరాజపురం,చెరుకుపల్లి గ్రామాల్లో పెసర, మినప పంటలను మంగళవారం పరిశీలించారు. సస్యరక్షణ చర్యలు,తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. వరి నూర్పులు చేసిన రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి



మిందివలసలో రైతులతో వరి చేనును కుప్పలు పెట్టిస్తున్న అధికారులు

కొత్తవలస: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసా యశాఖ అధికారులు సూచించారు. ఏఓ మాధురీశరణ్య ఆధ్వర్యంలో మండలంలోని మిందివలస, రామచంద్రాపురం,గులివిందాడ గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పొలాలల్లో కోసిన వరి పంటను వ్యవసాయ శాఖ సబ్‌డివిజనల్ అధికారి ఎల్.విజయతో కలిసి ఏఓ పరిశీలించి, రైతులతో వరి చేనును చిన్నచిన్న కుప్పలు వేయించారు.అపరాల పంటలకు బీమా సదుపాయం ఉందని, రైతులు ఎకరానికి రూ.300 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.

సర్కారు లోపం.. గురువులకు శాపం

- ఎస్ఏ-1 ప్రశ్నపత్రాల కోసం ఉపాధ్యాయులకు తిప్పలు
- రెండు పూటలా పోలీస్ స్టేషన్‌కు పరుగులు
- ప్రశ్న పత్రాల లీకేజీని అడ్డుకోవడంలో చేతులెత్తేసిన ప్రభుత్వం



పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నపత్రాలు తీసుకెళుతున్న ఉపాధ్యాయులు

చీపురుపల్లి: ఎప్పుడో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయన్న వార్తలు వింటాం. కానీ కూటమి సర్కారు నిర్లక్ష్యం కారణంగా 7, 8,9 తరగతులకు సాధారణంగా నిర్వహించే సెల్ఫ్ ఎస్సెస్‌మెంట్ టెర్మ్-1 (ఎస్ఏ) పరీక్షల పత్రాలు సైతం తాజాగా లీకవ్వడం అటు ఉపాధ్యాయులను ఇటు తల్లిదండ్రులతో పాటు విద్యార్థులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ విద్యాశాఖకు ఎంత చిత్త శుద్ధి ఉందో, ఎంత భద్రత తీసుకుంటుందో ఎస్ఏ-1 గణితం ప్రశ్న పత్రం లీకైన సంగతి చూస్తే అర్థమవుతోంది. ప్రశ్న పత్రాల లీకేజీలో ప్రభుత్వ నిర్లక్ష్యం ఉపాధ్యాయులకు శాపంగా మారింది. నేరుగా పాఠశాలలకు రావాల్సిన ఎస్ఏ-1 ప్రశ్న పత్రాలను పోలీస్ స్టేషన్లకు వెళ్లి తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించడంతో గురువులకు తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వ నిర్ణయం ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలకు తలనొప్పిగా మారింది. వారంతా ప్రశ్నపత్రాలు తీసుకొచ్చేందుకు పోలీస్‌స్టేషన్‌కు పరుగులు తీయాల్సి వచ్చింది. అది కూడా ఒకసారి కాదు ఉదయం, మధ్యాహ్నం రెండు సార్లు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ప్రశ్నపత్రాలు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రశ్న పత్రాలను లీకవ్వకుండా చూసుకోవడంతో పాటు లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం చేతులెత్తేసింది.

- 'చీపురుపల్లి మండల కేంద్రం నుంచి పి.కె.పాలవలస జెడ్పీ ఉన్నత పాఠశాలకు దాదాపు 20 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఆ పాఠ శాలలో పరీక్షలు నిర్వహించాలంటే ఉపాధ్యాయుల రోజుకు రెండుసార్లు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ప్రశ్నపత్రాలు తీసు కెళ్లాల్సి ఉంది.'
- 'గుర్ల మండల కేంద్రం నుంచి పెదబంటుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 20 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడ నుంచి ఉపా ధ్యాయులు రోజుకు రెండు పూటలా మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ప్రశ్నపత్రాలు తీసుకెళ్లాలి.'
- 'మెరకముడిదాం మండల కేంద్రం నుంచి గరుగుబిల్లి ఉన్నత పాఠశాల 27 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడి నుంచి రోజూ రెండు పూటలా ఉపాధ్యాయులు బుధరాయవలస పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ప్రశ్న పత్రాలు తీసుకెళ్లాల్సి ఉంది.'
- 'గరివిడి మండల కేంద్రం నుంచి బొండపల్లి ఉన్నత పాఠశాల 14 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడి ఉపాధ్యాయులు రెండు పూటలా గరివిడి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ప్రశ్న పత్రాలు తీసుకువెళ్లాల్సి వస్తోంది.'

గణితం పేపర్ లీకేజీతో తలనొప్పులు

ఎస్ఏ-1కు సంబంధించి ఈ నెల 16వ తేదీన 6, 8, 10 తరగతి విద్యార్థులకు ఉదయం 9.15 గంటలకు గణితం పరీక్ష నిర్వహించాల్సి ఉంది. అయితే గణితం ప్రశ్నపత్రం లీకవ్వడం, ఆన్సర్ షీట్ సైతం సామాజిక మాధ్యమాల్లో రావడంతో విద్యాశాఖాధికారులు ఆరోజు పరీక్షను రద్దు చేసిన విషయం తె లిసిందే. 17న పీఎస్ జనరల్ సైన్స్ పరీక్ష నిర్వహించారు. 18న బైలాజికల్ సైన్స్, 19న సోషల్ పరీక్షలు జరగనున్నాయి. లీకేజీ కారణంగా రద్దయిన గణితం పరీక్షను ఈనెల 20న నిర్వహించనున్నారు.

పోలీస్‌స్టేషన్‌కు పరుగులు

గణితం ప్రశ్నపత్రం లీకేజీ వల్ల మిగతా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రశ్నపత్రాలను పరీక్షకు గంట ముందు పోలీస్ స్టేషన్ నుంచి పాఠశాలలకు తీసుకువెళ్లాలని హెచ్ఎంలకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతవరకు టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్ష ప్రశ్నపత్రాలను మాత్రమే పోలీస్‌స్టేషన్ నుంచి తీసుకొచ్చేవారు. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే ఎస్ఏ-1 వంటి పరీక్షలకు కూడా ప్రశ్న పత్రాలను రోజూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోంది.

చీపురుపల్లి నియోజకవర్గంలోని ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వివరాలు

మండలం	ప్రాథమికోన్నత పాఠశాలలు	ఉన్నత పాఠశాలలు
చీపురుపల్లి	04	11
గరివిడి	12	07
మెరకముడిదాం	06	09
గుర్ల	05	13

ఎక్కడో పేపర్ లీకైతే అందరికీ శిక్షా..?



ఎక్కడో పేపర్ లీకైతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో హెచ్ఎంలకు ఇబ్బందులు పెట్టడం సరికాదు. పేపర్ లీకేజీకు సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకుని శిక్షించాలే కానీ ప్రధానోపాధ్యాయులందరినీ శిక్షించడం న్యాయమా..? రోజూ మండల కేంద్రాలకు సుదూర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల నుంచి రెండు పూటలా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ప్రశ్నపత్రాలు తీసుకురావడం చాలా ఇబ్బందికరం. దీనిపై ఉన్నతాధికారులు పునరాలోచన చేయాలి. ఇప్పటికే చాలా మంది హెచ్ఎంలు ఎల్‌డీపీ శిక్షణలో ఉండగా మరికొంత మంది ఉపాధ్యాయులు సెలవులో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రశ్నపత్రాలను నేరుగా పాఠశాలలకు పంపించే చర్యలు తీసుకోవాలి.

– గొర్లె పద్మావతి,
యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, చీపురుపల్లి

వలలో చిక్కిన కొండచిలువ



డంపింగ్ యార్డులో ఉంచిన కొండచిలువ

గజపతినగరం: మండల కేంద్రంలోని చంపావతి నదిలో సోమవారం సాయంత్రం చేపల వేటకు వెళ్లిన జాలర్ల వలకు భారీ కొండ చిలువ చిక్కింది. ఈకొండ చిలు వను స్థానిక డంపింగ్ యార్డులోని కుండీలో వదిలి ఆ కుండీపై సిమెంట్ పలకలు వేశారు. మంగళవారం ఉదయం అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి, వారికి కొండచిలువను అప్పగించారు. చంపావతి నది పరిసర ప్రాంతాల్లో భారీ కొండచిలువలు సంచరిస్తున్నాయని, నివాసాల్లోకి వచ్చేసే ప్రమాదముందని స్థానిక సరాబుల కాలనీ, సంతతోట కాలనీ వాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థిని చితక్కొట్టిన ఉపాధ్యాయుడు

గంట్యాడ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని ఆపాఠశాలలోని ఓ ఉపాధ్యాయుడు చితక్కొట్టినట్లు సమాచారం. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయుడు కారు పార్కింగ్ చేసిన పక్కనే విద్యార్థి ఆడుకుంటున్నాడు. కారుకు గీతలు పడతాయేమోనని చెప్పి ఉపాధ్యాయుడు విద్యార్థి తొడలపై కర్రతో తీవ్రంగా కొట్టడంతో తొడలు వాసిపోయాయి.దీంతో విద్యార్థి తల్లిదండ్రులకు విషయం చెప్పాడు. ఇదే విషయాన్ని డీఈఓ మాణిక్యంనాయుడు వద్ద సాక్షి ప్రస్తావించగా.. విద్యార్థిని ఉపాధ్యాయుడు కొట్టినట్లు సమాచారం అందలేదని, ఘటనపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఘనంగా బొత్స సందీప్ పుట్టినరోజు వేడుకలు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న బొత్స సందీప్

గుర్ల: శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ తనయుడు, ధీర ఫౌండేషన్ అధినేత సందీప్ పుట్టినరోజు వేడుకలను పెనుబర్తిలో సర్పంచ్ తుమ్మగుంటి మాధవి, వైఎస్సార్‌సీపీ నాయకులు తుమ్మగుంటి పరమేష్, రెడ్డి అచ్యుతరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సందీప్ కేక్ కట్ చేసి నాయకులకు పంచి పెట్టారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు , పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు , బెల్లాన బంగారునాయుడు,బోళ్ల సుబ్రహ్మణ్యం, కెంగువ మధుసూధన రావు, తోట తిరుపతిరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో...

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బొత్స సందీప్ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భార్య పూజితతో కలిసి సందీప్ కేక్ కట్ చేశారు. పార్టీ సీనియర్ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు,గరివిడి జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, గరివిడి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొణిశ కృష్ణంనాయుడు, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు,మెరకముడిదాం మండల పార్టీ అధ్యక్షుడు కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేశ్, గుర్ల నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు,తోట తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నకారా కృషితోనే పింఛన్



చీపురుపల్లి: నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు



శృంగవరపుకోట: మాట్లాడుతున్న రైల్వే పెన్షనర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సూర్యారావు

చీపురుపల్లి: ధరమ్ స్వరూప్ నకారా కృషితోనే ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు పింఛన్ వస్తోందని చీపురుపల్లి, మెరకముడిదాం మండలాల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.సత్యం చెప్పారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో పెన్షనర్ల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు.ఈసందర్భంగా డి.ఎస్.నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు పెన్షనర్లు మాట్లాడుతూ ప్రస్తుతం పెన్షనర్లు పొందుతున్న సదుపాయాలన్నీ నకారా పుణ్యమేనని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ సదుపాయం కల్పించేందుకు నకారా పోరాటం చేశారని గుర్తు చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు సుబుద్ది లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి అంపోలు సత్యనారాయణ, కోశాధికారి కెల్ల జగన్నాథం, ఇప్పిలి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోటలో..

శృంగవరపుకోట: స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో రైల్వే పెన్షనర్స్ ఫెడరేషన్ నేతృత్వంలో మంగళవారం పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు.డి.ఎస్.నకారా చిత్రపటానికి సంఘం అధ్యక్షుడు బొడ్డేటి సూర్యారావు, పెన్షనర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పింఛన్లు ఇవ్వాలని డి.ఎస్.నకారా సుదీర్ఘ న్యాయపోరాటం చేశారని గుర్తు చేశారు. ఆపోరాటాల వల్లే ఉద్యోగులకు ప్రభుత్వం పింఛన్ ఇవ్వాలని, అది వారి హక్కు అని 1982 డిసెం బర్ 17న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. నకారా ఎన్నో కుటుంబాలకు కొత్త జీవితం ప్రసాదించారన్నారు. ర్యక్రమంలో పలువురు పెన్షనర్లు హాజరయ్యారు.

భూముల రీసర్వే చేపట్టండి



చీపురుపల్లి: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కర్లాం సర్పంచ్ భాగ్యలక్ష్మి

చీపురుపల్లి: తమ గ్రామానికి సంబంధించిన భూముల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో తప్పులు తడకలుగా ఉన్నా యని, రీసర్వే చేసి సరి చేయాలని కర్లాం సర్పం చ్ బాణాన భాగ్యలక్ష్మి తహసీల్దార్ రాజారావును కోరారు. కర్లాం గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్‌కు సర్పంచ్ వినతి ప త్రం అందజేశారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పుల వల్ల వన్‌బీ లు రావడం లేదని, మ్యుటేషన్‌లు అవ్వక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తక్షణ మే రీసర్వే చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

- దత్తిరాజేరు: మండలంలోని వంగర,వింధ్యవాసి గ్రామాల్లో తహసీల్దార్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వ హించారు. పలువురు రైతులు తమ భూసమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు.
- బొండపల్లి: నెలివాడ,కెరటాం గ్రామాల్లో తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూసమస్యలపై రైతుల నుంచి అర్జీలు స్వీకరించి, 45 రోజుల్లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.ఆ గ్రామాల సర్పంచ్‌లు తాళ్లపూడి కీర్తి,నంబూరి రాజేష్,ఆర్ఐ హరికృష్ణ పాల్గొన్నారు.
- గజపతినగరం: పట్రువాడలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తమ భూసమస్యలు పరిష్కరించాలని కోరుతూ 11మంది రైతులు తహసీల్దార్ బి.రత్నకుమార్‌కు అర్జీలు అందజేశారు.సర్పంచ్ బోనిసంగమయ్య, ,వైస్ సర్పంచ్ పారిపిరెడ్డి అచ్చెన్న,ఆర్ఐ కె.అప్పలరాజు, పాల్గొన్నారు.
- వేపాడ: బల్లంకి, ముకుందరాజపురం గ్రామాల్లో తహసీల్దార్ రాములమ్మ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆరుగురు రైతులు తమ భూసమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు అర్జీలు అందజేశారు.ఆర్ఐ రామలక్ష్మి పాల్గొన్నారు.
- చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని తోండ్రంగిలో తహసీల్దార్ సీహెచ్.బంగారాజు ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆర్ఐ అచ్చుతరావు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇదేం ప్రోటోకాల్..!



కర్లాం రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న జనసేన నాయకుడు

చీపురుపల్లి: రెవెన్యూ సదస్సుల్లో అధికారులు వింత ప్రోటోకాల్ పాటిస్తున్నారు. సదస్సులకు ప్రజాప్రతినిధులు హాజరైతే వారిని వేదికపై కూర్చోబెట్టి ప్రోటోకాల్ పాటించడం చూస్తుంటాం. కానీ మండలంలో మాత్రం పార్టీ నాయకులను వేదికపై కూర్చోబెడు తుండడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎలాంటి హోదా లేకపోయినా కూటమి నాయకులను వేదికపై కూర్చోబెట్టడమే కాకుండా వారితో ఇష్టారాజ్యంగా ప్రసంగాలు చేయిస్తుండడంపై స ర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. కర్లాం గ్రామంలో మంగళవారం నిర్వహించి న రెవెన్యూ సదస్సులో అదే జరిగింది.జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి విజనగిరి శ్రీనివాస రావు వేదికపైకి వెళ్లి తహసీల్దార్ పక్కన కూర్చుని ప్రసంగించ డం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.

విద్యుత్ బిల్లుల దగ్ధం



విద్యుత్ బిల్లులను దగ్ధం చేస్తున్న సీపీఎం నాయకులు

కొత్తవలస: పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ మండలంలోని గాంధీనగర్ గ్రామంలో సీపీఎం నాయకులు విని యోగదారులతో కలిసి మంగళవారం నిరసన తెలిపారు. సీపీఎం నాయకుడు గాడి అప్పారావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అయిదేళ్లలో విద్యుత్ చార్జీలను పెంచబోమని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి న ఆరునెలల్లోనే రెండు సార్లు చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్ల ఏర్పా టును వ్యతిరేకించిన వారే అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ముందుకురావడమేంటని ప్రశ్నించారు.

తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేయాలి



ఏకసభ్య కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత ప్రజాప్రతినిధుల సమాఖ్య ప్రతినిధులు

చీపురుపల్లి: ఎస్సీ ఉపకులాల వర్గీకరణను తక్షణమే చేపట్టాలని దళిత ప్రజాప్రతినిధుల సమాఖ్య విజ్ఞప్తి చేసింది. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి మంగళవారం వచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రానుకు మండల దళిత ప్రజాప్రతినిధుల సమాఖ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం యూనిట్‌గా ఎస్సీ ఉపకులాల వర్గీకరణను తక్షణమే చేపట్టాలని కమిషన్‌ను కోరామని చెప్పారు. మాదిగ కులానికి చెందిన దాదాపు 150 మంది జిల్లాలో ప్రజాప్రతినిధులుగా ఉన్నట్లు తెలిపారు. మాదిగ, వాటి ఉపకులాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చెప్పిన విధంగా అన్ని కులాలు అభివృద్ధి చెందాలంటే జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేపట్టాలని కమిషన్‌ను కోరామన్నారు. సంఘ నాయకులు కోరుకొండ దాలయ్య, గర్భాపు రామారావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

క్షయరహిత సమాజాన్ని నిర్మిద్దాం



క్షయరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహాయ ,సహకారాలు అందించాలని వియ్యంపేట పీహెచ్‌సీ వైద్యాధికారి గోపాలకృష్ణ అన్నారు. జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంలో తుమ్మికాపల్లి గ్రా మంలో మంగళవారం అవగాహన సదస్సు తో పాటు వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు. 65 మందికి కఫం పరీక్షలు చేయడంతో పాటు ఎక్స్‌రేలు తీశారు. వ్యాధి లక్షణాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. టీబీ సూపర్‌వైజర్ బి.శ్రీనివాస్, సర్పంచ్ విరోతి కొండలరావు, ఎంపీటీసీ పిల్లా లక్ష్మి, మాజీ సర్పంచ్ పిల్లా అప్పలరాజు,పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

– కొత్తవలస

జాగ్రత్తలు తప్పనిసరి



సర్వేంద్రియానం నయనం ప్రధానమని పెద్దలు అన్నారని, కంటి ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయరాదని, దృష్టి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మానవీయత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బి.వి.గోవిందరాజులు సూచించారు. ఆసంస్థ ఆధ్వ ర్యంలో పేరిపి గ్రామంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పుష్పగిరి కంటి ఆస్పత్రి సిబ్బంది 87 మందికి కంటి పరీక్షలు చేసి 38 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వీరికి పుష్పగిరి కంటి ఆస్పత్రి లొఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించనున్నామని గోవిందరాజులు తెలిపారు.

– చీపురుపల్లి

గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం



గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ సత్యవంతుడు కోరారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై వేపాడ మండలంలోని సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులకు రెండు రోజుల పాటు మండల కేంద్రంలో నిర్వహించిన శిక్షణ మంగళవారం ముగిసింది. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, పేదరికంలేని సమాజం నిర్మాణానికి కృషి చేయాలని, ప్రజలకు సురక్షిత తాగునీరు అందేలా చూడాలని, తరచూ పారిశుధ్య పనులు చేయించాలని సూచించారు.జెడ్పీటీసీ అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

– వేపాడ